Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, అక్టోబరు 4, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## భారత్ ఎన్నటికీ తలవంచదు.., అవమానాన్ని సహించదు

### ::: వాణిజ్య లోటును సరిచేస్తామని పుతిన్ హామీ



న్యూఢిల్లీ, అక్టోబరు 3, (వాయిస్ టుడే) : రష్యాతో ఇంధన వాణిజ్యం తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారత్ ఎన్నటికీ బయటి శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గదని, అలాంటి అవమానాన్ని ఎప్పటికీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా వెనక్కి తగ్గకపోతే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకే భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు.రష్యాలోని సోచి నగరంలో జరిగిన

(మిగతా 2వ పేజీలో)

# గ్రామాల్లో ఎన్నికల సందడి

**హైదరాబాద్, అక్టోబరు 3,(వాయిస్ టుడే)**




ప్రాదేశిక ఎన్నికలు మహబూబా బాద్ జిల్లాలో రెండు దశల్లో నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో గ్రా మాల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 జెడ్పిటిసి స్థానాలు, 193 ఎంపీటీసీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహి స్తున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న అధికారులు, పోలీసు బందోబస్తు, ఇతర అవస రాల ప్రాతిపదికన నేపథ్యంలో రెండు విడుదల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి విడతలు 9 జడ్పిటిసి స్థానాలు, వాటి పరిధిలో ఉన్న 104 ఎంపీటీసీ స్థానాలకు, రెండవ విడత 9 జడ్పిటిసి స్థానాలు, వాటి పరిధిలో ఉన్న 89 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపట్టారు.రెండు విడతల్లో జరిగే ఎన్నికలకు బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు పూర్తి చేశారు. 18 జెడ్పిటిసి స్థానాలు, 193 ఎంపీటీసీ స్థానాలకు 1,066 పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే ఖరారు చేశారు. మొత్తం 5,56,780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించాల్సి ఉండగా, 24 మంది రిటర్నింగ్ అధికారులను, 22 మంది అసిస్టెంట్ రిటర్న్ అధికారులను నియమించారు.అలాగే 1,279 మంది పోలింగ్ అధికారులను, 5,858 పోలింగ్ సిబ్బందిని

(మిగతా 2వ పేజీలో)

## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్‌గేట్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3, (వాయిస్ టుడే)**



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా ఉందని ఆయన కొనియాడారు. భారత పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సులేట్ జనరల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బిల్ గేట్స్ మాట్లాడుతూ... "ఈ రోజు భారత్ ఆవిష్కరణల్లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను కాపాడి, మెరుగుపరిచే పరిష్కారాలను అందిస్తోంది. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో భారత్‌తో మా భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. గాంధీజీ ఆశయాలైన సమానత్వం, గౌరవం తమ ఫౌండేషన్ పనికి పునాది వంటివని గేట్స్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. వాషింగ్టన్, సియాటిల్ నగర ప్రభుత్వాల నుంచి సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో 'ప్రస్తుత ప్రపంచంలో గాంధీ విలువల ప్రాముఖ్యత' అనే అంశంపై యూఎస్ గ్లోబల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు జొనాథన్ గ్రానోఫ్ ప్రత్యేక ప్రసంగం చేశారు. అంతకుముందు, బెల్యూ పబ్లిక్ లైబ్రరీ వద్ద ఉన్న

(మిగతా 2వ పేజీలో)

## పాతకాపుకే కమలం టిక్కెట్

**హైదరాబాద్, అక్టోబరు 3, (వాయిస్ టుడే)**

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం.గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్ అభ్యర్థిగా కంజర్ల విజయలక్ష్మి ?



హైదరాబాద్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికను రేవంత్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆశావహులు ఎక్కువగా ఉండటంతో అభ్యర్థిని ఖరారు చేయడంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ మాగంటి గోపినాథ్ భార్యను అభ్యర్థిగా ప్రకటించింది. మాగంటి సునీతతో పాటు కుటుంబ సభ్యులు ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ మహిళా అభ్యర్థిని బరిలోకి దించడంతో.. కాంగ్రెస్ కూడా అదే స్టాటజీని వర్క్ ఔట్ చేయాలని చూస్తోంది. మాజీమంత్రి కంజర్ల లక్ష్మీనారాయణ కోడలు కంజర్ల విజయలక్ష్మి ఇక్కడ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. జూబ్లీహిల్స్లో యాదవ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. మహిళ సెంటిమెంట్ కూడా వర్క్ అవుట్ అయ్యే అవకాశం ఉండటంతో.. కంజర్ల విజయలక్ష్మీ పేరు తెరపైకి వచ్చింది. జలగం వెంగ్రావు కేబినెట్లో మంత్రిగా పనిచేసిన కంజర్ల లక్ష్మీనారాయణ యాదవ్ కోడలు విజయలక్ష్మి. ఆయన 1973- 78 బీసీ, లేబర్ మినిస్టర్ గా పనిచేశారు. అంతే కాదు లక్ష్మీనారాయణ పేరుపై జూబ్లీహిల్స్ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. దీంతో అక్కడి ప్రజల్లో కంజర్ల ఫ్యామిలీకి మంచి పేరుతో పాటు. గుర్తింపు ఉంది.

**సేవా కార్యక్రమం చేయడంలో**

నిత్యం ప్రజల్లో సేవా కార్యక్రమాలు చేయడంలో కంజర్ల ఫ్యామిలీ

(మిగతా 2వ పేజీలో)



## పాకిస్తాన్‌కు రాజ్‌నాథ్ వార్నింగ్

హైదరాబాద్. అక్టోబరు 3, (వాయిస్ టుడే) : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. చొరబాట్లకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. గుజరాత్ భూజ్ సరిహద్దులో సైనికులతో కలిసి దసరా వేడుకల్లో భాగంగా ఆయుధ పూజలో పాల్గొన్న సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా అమల్లోనే ఉందని ఆయన పునరుద్ఘాటించారు. సరిహద్దుల్లో తోక జాడిస్తున్న పాకిస్తాన్‌కు భారత రక్షణ మంత్రి మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సర్ క్రీక్ ప్రాంతాన్ని తాకాలని చూస్తే తగిన శాస్తి తప్పదని పాకిస్తాన్‌ను గట్టిగా హెచ్చరించారు. సర్ క్రీక్ వైపు కన్నెత్తి చూస్తే చారిత్రకంగా, భౌగోళికంగా పాకిస్తాన్‌ను నామరూపాలు లేకుండా చేసేందుకు భారత ఆర్మీకి ఎంతో సమయం పట్టదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.



## ఇవాళ ఏపీలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

**విజయవాడ, అక్టోబరు 3, (వాయిస్ టుడే)**

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ఆటో, క్యాబ్ డ్రైవర్లకు శుభవార్త చెప్పింది. వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది. అక్టోబర్ 4వ తేదీన ఆటో, క్యాబ్ డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభించనుంది. ఈ పథకం ద్వారా అర్హత గల ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 చొప్పున ఆర్థిక సహాయం అందుకోనున్నారు. గత ప్రభుత్వం వాహనమిత్ర కింద ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర్చగా.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు కారణంగా ఇబ్బంది పడకూడదని క్యాబ్, ఆటో డ్రైవర్ల కోసం కొత్త పథకాన్ని తీసుకొచ్చింది.

**మొత్తం లబ్దిదారుల ఖాతాల్లో రూ.435 కోట్లు జమ**

మొత్తం 3,23,375 దరఖాస్తులు రాగా, 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది డ్రైవర్లను అర్హులుగా గుర్తించినట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. వారి ఖాతాల్లో మొత్తం రూ.435.35 కోట్లు జమ కానున్నాయి. అర్హులైన లబ్ధిదారుల జాబితాలో పేరు లేకపోతే ఆందోళన చెందవద్దని, సంబంధిత సమస్యను పరిష్కరించి వారి పేర్లను జాబితాలో చేర్చి ఆర్థిక సహాయం చేస్తామని సీఎం చంద్రబాబు ఇటీవల స్పష్టం చేశారు. ప్రతి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయడానికి

(మిగతా 2వ పేజీలో)

## ఒకే దెబ్బకు రెండు... బీఆర్ఎస్ స్థానిక వ్యూహమిదే

హైదరాబాద్, అక్టోబరు 3,(వాయిస్ టుడే) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటాలని యోచిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి. దీంతో పల్లె, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరపతి ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవడానికి కేటీఆర్ సిద్ధమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపలేవన్నది జనానికి తెలియజేయాలని భావిస్తున్నారు. తన సోదరి కల్వకుంట్ల కవిత పార్టీ నేతలపై విమర్శలు చేయడంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. కవిత ప్రభావం ఈ ఎన్నికల్లో ఉండకుండా ఉండేలా చూసుకోవాలని నేతలకు కేటీఆర్ ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఈ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానే అయి లోకల్ ఎన్నికలను ఎదుర్కొనాలని నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచారం వరకూ నేతలను సమన్వయం చేసుకుంటూ వెళతానని, పార్టీ కోసం గత రెండేళ్లుగా పార్టీ కోసం బాగా పనిచేస్తున్న వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని నేతలను ఆదేశించారు.మరొకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా అవలంబిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ కు అనుకూలంగా మారేలా నేతలు వ్యవహరించాలని కేటీఆర్ ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే కొన్ని సీట్లు అత్యధికంగా గెలిచి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఏంటో చెప్పాలని కేటీఆర్ నేతలకు సూచించారు. తాను జిల్లాల వారీగా పర్యటిస్తానని, మరికొన్ని జిల్లాల్లో హరీశ్ రావు కూడా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరుపై బాకీ కార్డును కేటీఆర్ విడుదల చేశారు. ఈ బాకీ కార్డు ప్రతి ఇంటికి చేరేలా చూడాలని కేటీఆర్ నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలతో ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అటు కవితను దెబ్బతీసి పార్టీ క్షేత్ర స్థాయిలో బలంగా ఉందన్న విషయాన్ని తెలియజెప్పేలా వ్యవహరించాలని కేటీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ విధ్వంసం: కేటీఆర్



హైదరాబాద్ అక్టోబర్ 3 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ 2025 నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు.గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు."అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

వాయిస్ టుడే
జనగొంతుక - మనసేత్రం
శుక్రవారం, అక్టోబరు 4, 2025

# ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్‌గేట్స్

గాంధీ విగ్రహానికి, సియాటిల్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వాషింగ్టన్ స్టేట్ సెనేటర్ వందనా స్లాటర్ పుష్పాంజలి ఘటించారు. సియాటిల్, బెల్వ్యూ నగరాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భారత-అమెరికన్ సమాజం పాల్గొంది. ఈ సందర్భంగా చిన్నారులు గాంధీజీకి ఇష్టమైన భజన గీతాలను ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని భారత కాన్సులేట్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

# ఇవాళ ఏపీలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

ఏపీ ప్రభుత్వం సుమారు రూ.435 కోట్లు ఖర్చు చేయనుంది. ఆటో డ్రైవర్లతో పాటు క్యాబ్ డ్రైవర్లకూ ఈ పథకం వర్తించనుంది. ఈ పథకం ద్వారా డ్రైవర్ల ఆదాయ భద్రతకు దోహదం చేస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

**సామాజిక వర్గాలు లబ్ధిదారుల సంఖ్య ఖాతాల్లో జమయ్యే నగదు**

1 వెనుకబడిన వర్గాలవారు (BC) 1,61,760 242,64,00,000, 2 షెడ్యూల్డ్ కులాలు 70,578 105,86,70,000, 3 కాపులు 25,694 38,54,10,000, 4 షెడ్యూల్డ్ తెగ 13,410 20,11,50,000, 5 రెడ్డి 7,023 10,53,45,000, 6 ఈబీసీలు 4,190 6,28,50,000, 7 మైనారిటీలు 3,968 5,95,20,000, 8 కమ్మ 2,607 3,91,05,000, 9 క్షత్రియ 520 78,00,000, 10 బ్రాహ్మణ 363 54,45,000, 11 ఆర్య వైశ్య 121 18,15,000 మొత్తం 2,90,234 4,35,35,10,000

**ఆటో డ్రైవర్ల సేవలో పథకం వివరాలు**

స్కీమ్ ప్రారంభం: అక్టోబర్ 4, లబ్ధిదారులు: 2.9 లక్షల మంది డ్రైవర్లు, ఆర్థిక సహాయం: రూ.15,000 వార్షికం, మొత్తం ఖర్చు: రూ.435 కోట్లు

**ఎవరికి: ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లకు**

ఈ పథకం అమలు సందర్భంగా అధికారులు, డ్రైవర్ సంఘాలు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం పెంచి దీన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అర్హతల విషయంలో జాగ్రత్తగా పరిశీలన చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిగా కంజర్ల విజయలక్ష్మి ?

ముందు ఉంది. దీంతో తనకు టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు కంజర్ల విజయలక్ష్మి. తనకు టికెట్ ఇస్తే జూబ్లీహిల్స్ ప్రాంతంలోని పలువురు బీఆర్ఎస్ బలమైన లీడర్లు కాంగ్రెస్లోకి వస్తారని, తన గెలుపుకోసం పని చేస్తారని ఆమె చెప్తున్నారు. యాదవ సామాజిక వర్గం తర్వాత జూబ్లీహిల్స్ ప్రాంతంలో కమ్మ సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వారితోనూ తనకు మంచి సంబంధాలు ఉన్నాయని..టికెట్ ఇస్తే తాను గెలుస్తానని పలువురు మంత్రులకు ఆమె చెప్పారు. దీంతో అధిష్టానం కూడా ఆమె పేరును పరిశీలిస్తోందని తెలుస్తోంది.

# 13 పాక్ జెట్లు కూల్చేశాం

**ఇందులో అమెరికా, చైనా తయారీ విమానాలున్నాయి**

**ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు చావుదెబ్బ**

**ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ వెల్లడి**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌తో ప్రత్యర్థి దేశం పాకిస్తాన్‌కు చావుదెబ్బ తగిలిందని, భారీగా నష్టపోయిందని భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ స్పష్టంచేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్తాన్‌కు చెందిన 12 నుంచి 13 ఫైటర్ జెట్లు కూల్చివేశామని, ఇందులో అమెరికాలో తయారైన ఎఫ్-16 యుద్ధ విమానాలు, చైనాలో తయారైన జేఎఫ్-17 యుద్ధ విమానాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. భారత యుద్ధ విమానాలను పాక్ సైన్యం కూల్చివేసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. అవన్నీ 'మనోహరమైన కథలు' అంటూ కొట్టిపారేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా సమావేశంలో అమర్‌ప్రీత్ సింగ్ మాట్లాడారు. పాకిస్తాన్ భూభాగంలోకి 300 కిలోమీటర్లకుపైగా చొచ్చుకెళ్లి మరీ దాడి చేశామని, మన వైమానిక దళం ఇప్పటిదాకా సాధించిన వాటిలో ఇది 'లాంగెస్ట్ కిల్' అని పేర్కొన్నారు. దూరంగా ఉన్న శత్రువును దెబ్బకొట్టామని, ఇది ఈ సంవత్సరానికే 'హైలైట్' అని అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు వాటిల్లిన నష్టంపై భారత వైమానిక దళం అధినేత స్పష్టమైన వివరాలు బయటపెట్టడం ఇదే మొదటిసారి. పాక్ గగనతలంలో కొన్ని, భూభాగంపై మరికొన్ని ఫైటర్‌జెట్లను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. వీటిలో ఎఫ్-16లు, జేఎఫ్-17లతోపాటు ఒక నిఘా విమానం కూడా ఉందని వెల్లడించారు.

# భారత్ ఎన్నటికీ తలవంచదు.. అవమానాన్ని సహించదు



వాల్డాయ్ అంతర్జాతీయ చర్చా వేదికలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి భారత్ సహా 140 దేశాల నుంచి భద్రతా, భౌగోళిక రాజకీయ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ "భారత్‌తో మాకు ఎలాంటి సమస్యలు లేవు, ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు. ఆయన నాయకత్వంలో భారత్ ఎవరి ఒత్తిళ్లకూ లొంగదు. అమెరికా మాట విని రష్యా నుంచి ఇంధనం కొనడం ఆపేస్తే భారత్ దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు నష్టపోవాల్సి వస్తుంది" అని వివరించారు.అమెరికా చర్యలు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని పుతిన్ హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతాయని అన్నారు. ఇది అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి పెంచి, వడ్డీ రేట్లను అధికంగా ఉంచేలా చేస్తుందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తుందని విశ్లేషించారు. భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని పుతిన్ హామీ ఇచ్చారు. "భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను అధికంగా కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నాం" అని ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో జరగనున్న తన భారత పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు.

**అమెరికా ద్వంద్వ నీతిపై విమర్శ**

ఇదే సమయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని పుతిన్ ఎండగట్టారు. "అణు విద్యుత్ కోసం అమెరికాకు పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. వారికి యురేనియం సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. ఓ వైపు మా నుంచి యురేనియం కొనుగోలు చేస్తూ, మరోవైపు ఇంధన వాణిజ్యం విషయంలో భారత్‌పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

# గ్రామాల్లో ఎన్నికల సందడి

నియమించారు. నామినేషన్ల స్వీకరణకు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 142 మంది ఆర్వో, ఏఆర్వోలను నియమించారు. 12 మంది జిల్లాస్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించి వివిధ విభాగాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు.



**మొదటి ఎన్నికలు జరిగే మండలాలు**

బయ్యారం, చిన్న గూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నరసింహులపేట, పెద్ద వంగర, తొర్రూరు ఉన్నాయి. అక్టోబర్ 10 నుండి నామినేషన్ల స్వీకరణ, 23వ తేదీన ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

**రెండో దశ ఎన్నికలు జరిగే మండలాలు**

డోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సిరోలు మండలాలు. అక్టోబర్ 13 నుండి నామినేషన్ల స్వీకరణ, 27వ తేదీ ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

**ఎన్నికలు నిర్వహిస్తారా?**

స్థానిక పోరుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ల అమలులో న్యాయపరమైన చిక్కులు తొలగిపోతాయా, ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్న అంశం ఈనెల 8న స్పష్టమయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆ తరువాతే పోటీ వ్యవహారం చూద్దామని ఆలోచనలో వివిధ పార్టీల నాయకులు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.అయితే మరోవైపు ఇప్పటికే ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం జడ్పీటీసి, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయడానికి చాలామంది నేతలు సన్నాహాలు ప్రారంభించారు. అయితే చాలా చోట్ల తమకు అనుకూలంగా పోటీ చేయడానికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో నిరాశకు లోనవుతున్నారు.

**బీసీలకు పెద్దపీట**

మహబూబాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ప్రవేశపెట్టిన 42 శాతం బీసీల రిజర్వేషన్ల వల్ల ఈసారి జడ్పీటిసి, ఎంపీపీ స్థానాల్లో బీసీలకు పెద్దపీట లభించింది. 2019లో 16 ఎంపీపీ, 16 జెడ్పీటిసి స్థానాలు ఉండగా బీసీలకు ఎంపీపీ స్థానాల్లో ఒక్కటి కూడా కేటాయించలేదు.ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఆరు స్థానాలు కేటాయించారు. అలాగే 2019లో జరిగిన జెడ్పీటిసి ఎన్నికల్లో బీసీలకు ఒక్క స్థానం కూడా కేటాయించకపోగా ఇప్పుడు ఏడు స్థానాలను కేటాయించడంతో బిసి వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# పాతకాపుకే కమలం టిక్కెట్

క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటీ అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమ్మాల చేపట్టాలని సూచించారు.జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది.మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది.టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చూట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు.మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

# సర్వేజనా సుఖినోభవంతే.. భారతీయ సంస్కృతి

**అలయ్‌బలయ్ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ**



హైదరాబాద్: భారతీయ సంస్కృతి 'సర్వేజనా సుఖీనోభవంతు'తో ముడిపడి ఉందని గవర్నర్ డా.జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. భారత్‌లో ఒక ప్రాంతం, మరో ప్రాంతం, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పండుగలు, ఆచారాల వంటివి మారినా భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా సంస్కృతి, సంప్రదాయాలు కలగలిసి పోయాయన్నారు. శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మార్గదర్శకత్వంలో చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 'దసరా సమ్మేళనం'లో గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలయ్ బలయ్‌ని ఈ ఏడాది ప్రత్యేకంగా 'ఆపరేషన్ సింధూర్' వీరులకు శ్రద్ధాంజలి, సైనికుల త్యాగాలను స్మరించే కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిష్టుదేవ్‌వర్మ మాట్లాడుతూ అలయ్ బలయ్ వంటి అసాధారణమైన వేడుకల తర్వాత మానవ సంబంధాలు మరింత బలపడతాయని చెప్పారు. జమ్మిచెట్టును పూజించడం ద్వారా పర్యావరణం, ప్రకృతిని ప్రేమించాలనే పురాతన ధర్మాన్ని నేటికీ చాటి చెబుతున్నారన్నారు. మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా (సెంట్రల్ ఆఫీసర్ కమాండ్) ప్రసంగిస్తూ 'కేవలం 88 గంటల్లో ముగిసిన ఆపరేషన్ సింధూర్ భారత మిలటరీ చరిత్రలో గొప్ప ఆపరేషన్. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు ఆపరేషన్ సింధూర్ ఒక సమాధానం'అన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు 'దేశాన్ని కులం, మతం, ప్రాంతం పేరుతో చీల్చే ప్రయత్నాలు సాగవు. నేపాల్‌లో ఏదో జరిగిందని, భారత్‌లోనూ అలాంటిది జరుగుతుందని ఆశించేవారి ఆశలు నెరవేరవు, భిన్నత్వంలో ఏకత్వమే భారత్ బలం'అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశానికి ఏ సమస్య వచ్చిన అందరం ఏకం కావాలి. అదే నిజమైన అలయ్ బలయ్'అని అన్నారు. కేంద్ర న్యాయ శాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రసంగిస్తూ...'మనుషులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటే మనస్సులు పరిశుభ్రమవుతాయి. రాజస్తాన్‌లోని బికనీర్ ప్రాంతంలోనూ అలయ్ అంటూ జానపదగీతం ఉంది (పాడి వినిపించారు). జాతీయ సమైక్యతకు ఒక రూపం, చిహ్నంగా అలయ్ బలయ్ నిలుస్తోంది'అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'తెలంగాణ సాధనకు అందరం ఐక్యంగా పోరాటం చేశాం. బయట కత్తులు దూసుకునే వారు ఇక్కడకు రాగానే అలయ్ బలయ్ చేసుకుంటారు'అని చెప్పారు. సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ 'అలయ్ బలయ్'లో సత్కారం చేయించుకోవడం తొలిసారి. చాలా కొత్తగా ఉంది. ఇరవై ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం గొప్పవిషయం'అని చెప్పారు. ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం ప్రసంగిస్తూ 'అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకోవడం. ఇది మన పూర్వికుల నుంచి వస్తోంది'అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, డా.వివేక్ వెంకటస్వామి, సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డా.కె.నారాయణ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీలు డా.కె.లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్య, డీకే.అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎం.రఘునందన్‌రావు, అనిల్‌కుమార్ యాదవ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు సి.అంజిరెడ్డి, మల్క కొమురయ్య, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీలు ఏపీ జితేందర్‌రెడ్డి, వి.హనుమంతరావు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, గాయకులు విమలక్క, మంగ్లీ, వందేమాతరం శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అలయ్ బలయ్ ఫౌండేషన్ ప్రతినిధులు చింతలరామచంద్రారెడ్డి, డా.శిల్పారెడ్డి నిర్వహించారు.



# రికార్డ్‌స్థాయిలో మద్యం అమ్మకాలు

హైదరాబాద్: తెలంగాణలో మద్యం అమ్మకాలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. ప్రధానంగా సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మద్యం కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇందులో సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేయగా, అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయి అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ కావడంతో మళ్లీ శుక్రవారం నుంచి మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. ఈ ఒక్కరోజు రూ. 300 కోట్ల మద్యం బిజినెస్ అయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యుడిగా మరోసారి ఎంపీ వద్దిరాజు నియామకం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులయ్యారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా నియమితులవ్వడం ఇది వరుసగా మూడవ సారి. ఈ మేరకు లోకసభ డిప్యూటీ సెక్రటరీ సుజయ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సంఘంలో మొత్తం 31 మంది సభ్యులు కాగా,లోకసభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ఉంటారు. ఈ స్టాండింగ్ కమిటీకి ఛైర్మన్ గా లోకసభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే మరోసారి నియమితులయ్యారు.



# నాచారం, రహేజా విస్టాస్‌లో దసరా వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

నాచారం (వాయిస్ టుడే):దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హైదరాబాద్, నాచారం లోని రహేజా విస్టాస్ ను సందర్శించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొన్న ఆయనను రహేజా విస్టాస్ నివాసితులు ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమానికి చెన్నా రావు, బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఒక్కరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు ఈటెల రాజేందర్. భవిష్యత్తులో కూడా ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనను విజయవంతం చేసిన శంకరమంచి మనోజ్, రహేజా విస్టాస్ నివాసితులకు, ప్రజలకు కార్యకర్తలకు ఈటెల రాజేందర్ కార్యాలయం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.




# చెడుపై మంచి విజయానికి సూచిక రావణ దహనం : కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రావణ దహనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రావణ దహనం కార్యక్రమాన్ని పూర్తి చేసి ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. “రావణ దహనం చెడుపై మంచి విజయానికి ప్రతీక. సమాజంలో సత్యం, ధర్మం, న్యాయం ఎల్లప్పుడూ నిలుస్తాయి. ఇలాంటి సాంప్రదాయ పండుగలు మనకు ఐక్యత, స్ఫూర్తి, సానుకూలతను అందిస్తాయి” అని పేర్కొన్నారు.



# ఎల్బీనగర్ నియోజకవర్గంలో వివిధ దుర్గామాత మండపాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సందర్శించారు



హైదరాబాద్: విజయదశమి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో వివిధ దుర్గామాత మండపాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా, విధాతనికి నమస్కరిస్తూ, ప్రజల భద్రత, సౌభాగ్యం మరియు శాంతి కోసం ప్రార్థించిన ఆయన, మండపాల నిర్వాహకులతో సంభాషిస్తూ సామాజిక సమరసతను ప్రోత్సహించేలా పలు సూచనలు చేశారు.

మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, “విజయదశమి శుభపర్వదినం మనకు మంచి పై నమ్మకాన్ని, చెడు పై మంచి గెలిచే మార్గాన్ని చూపుతుంది. ఈ సందర్భంలో ప్రజల్లో ఐక్యత, శాంతి మరియు సహనం విలువలు బలపడాలి” అన్నారు. కార్యక్రమంలో యాదగిరి కేకే, ప్రభాకర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# అలయ్ బలయ్’ కార్యక్రమంలో పాల్గొన్న కీర్తి రెడ్డి



హైదరాబాద్ 3 అక్టోబర్ (వాయిస్ టుడే): నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మరియు కార్యక్రమంలో పాల్గొన్న కీర్తి రెడ్డిబిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ‘అలయ్ బలయ్’ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# హైడ్రా పేరుతో ముస్లిం ప్రజలకి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

జూబ్లీహిల్స్ 3 అక్టోబర్ (వాయిస్ టుడే.) వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లో ఉన్న మజీద్ ముందు.. ముస్లింలు నిరసన తెలిప్యారు..తెలంగాణ సీఎం తన సొంత జిల్లా కొడంగల్ లో స్మశాన వాటికలు మరియు దర్గాలు హైడ్రా పేరిట.. కూల్చడం జరిగింది.. దీనిపై ముస్లిం ప్రజలు దృష్టి పెట్టి.. ముస్లిం మైనారిటీ సోదరులకు అన్యాయం జరుగుతుందని..సెట్విన్ మాజీ చెర్మన్ ఆలీ బక్ రే తెలిపారు.ప్రజలకు మోసం చేస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికల నడుస్తున్న సందర్భంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓటు వేయకూడదని.. బి ఆర్ఎస్ పార్టీను ఓటు వేయాలని కోరారు.. పాల్గొన్న వాళ్లు జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య రావు.. తెలంగాణ స్టేట్ మహిళ వైస్ ప్రెసిడెంట్ గుంటి మంజుల రాణి.. సోయల్ ఖాన్.. బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు అర్పించిన సీఎం

## సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):-మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి శుక్రవారం పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# రాజేంద్ర నగర్ ఎమ్మెల్యేకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కే.రామకృష్ణ

రాజేంద్ర నగర్, 3 అక్టోబర్ (వాయిస్ టుడే) : దసరా పండగ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కొండల్లా రామకృష్ణ రెడ్డి , గుద్దిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారీ మల్లేష్ , నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ , నాయకులు శ్రవణ్ కుమార్ , గంగాధర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు.



# శివానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

హైదరాబాద్:అక్టోబర్ 03బీ( వాయిస్ టూ డే): శివానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు గత5 సంవత్సరాల నుండి ఘనంగా నిర్వహిస్తున్నమని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో పూజా కార్యక్రమంలో కుంకుమార్చన, హెూమాలు, అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంజయ్య పంతులు, రాధా కృష్ణ, పరమేష్ చారి, రఘుకుమార్, వేణుగోపాల్ నాయుడు, రామచందర్, వెంకటేశ్వర్, సత్యనారాయణ, శ్రీనివాస్, గుప్తా, సోంనాథ్ చారి, శోభ న్ శ్రీనివాస్, చారి తదితరులు పాల్గొన్నారు.




# దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: దసరా పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని మైత్రి స్టేడియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద నిర్వహించిన ధ్వజారోహన కార్యక్రమంలో పాల్గొని, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# విజయాలను చేకూర్చే విజయ దుర్గమ్మ ఆశీషులు ప్రజలందరిపై ఉండాలి : నీలం మధు ముదిరాజ్

**తెలంగాణ ప్రజల పెద్దపండుగ విజయదశమి..**

**చిట్కుల్ దసరా ఉత్సవాల్లో పాల్గొన్న నీలం..**

**ఘనంగా శావ ఉరిగేంపు, జమ్మి చెట్టుకు పూజలు..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : విజయాలను చేకూర్చే విజయ దుర్గమ్మ ఈ విజయదశమి పర్వదినాన ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం దసరా పండుగ సందర్భంగా తన స్వగ్రామం పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో జరిగిన దసరా ఉత్సవాల్లో ఆయన గ్రామ ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా వేణుగోపాల స్వామి ఆలయం నుంచి శావ తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం అందరితో అలయ్ బలాయ్ చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పెద్ద పండుగ దసరా అని ఆ జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దసరా పండుగ రోజు తీసుకునే అలాయి బలాయి ద్వారా పేద ధనిక తారతమ్యం లేకుండా అందరి మధ్య స్నేహపూర్వక వాతావరణం అలవడుతుందన్నారు. దసరా ఉత్సవాలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాక్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి దసరా పండుగ

**– విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలా శ్రీనివాస్ గుప్తా**

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి లోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి దసరా పండుగ సందర్భంగా శమీ వృక్షం (జమ్మి చెట్టు) పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ జమ్మి చెట్టు పూజా కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలా శ్రీనివాస్ గుప్తా, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల గురుకుల రఘుబాబు ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు నరేందర్ గుప్తా, ఆలయ మాజీ కమిటీ చైర్మన్ కాలేరు వినోద్ కుమార్ ప్రస్తుతం ఆలయ కమిటీ ధర్మకర్తలు సోమ రవీందర్ రెడ్డి బచ్చు రాజేంద్రప్రసాద్ ఆలయ నిత్య దాతలు గంగరాజు సతీష్ బ్రదర్స్, ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు పోత్నాక్ శ్రీధర్ పుట్ట గిరీష్ సుదర్శన్, సంతోష్, నవీన్ గుప్తా, ముదిరాజ్ సంఘం నాయకులు మహటాము రవి, మాటూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఊరిలో దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. ( వాయిస్ టుడే ప్రతినిధి ):– వాయిస్ టుడే ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత వాహన పూజ కార్యక్రమం ముగించుకొని సైదాపూర్ గ్రామంలోని జమ్మి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



రామ్ తడక్ రామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమం లొ పాల్గోన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, విజయ్ కుమార్, నవీన్ భారత్ తదితరులు పాల్గోన్నారు.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి )



కిలా నగర్ ఆంజనేయులు స్వామి ఆలయం లొ రావణ దహనం కార్యక్రమంలో పాల్గోన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్ జగన్ సురేష్, వాడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్, తాడూరి నర్సింహా,పంగారెక్కల స్వమి తదితరులు పాల్గోన్నారు.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి )

# గిరి బలిజ జీ.ఓ.5 స్టేటస్‌కోను స్వాగతించిన రాష్ట్ర కాపు జేఏసీ

**జీ ఓ 5 పూర్తిగా రద్దు చేయాలనీ డిమాండ్ చేసిన చందు జనార్దన్**

**జీ ఓ 7ను తెచ్చిన సీఎం. డిప్యూటీ సీఎం, నారా లోకేష్, సానా సతీష్‌కు ధన్యవాదాలు – జేఏసీ**

**కాపు బలిజ వర్గ సమస్య లను తీర్చాలని డిమాండ్ చేసిన. జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్**




విజయవాడ..అక్టోబర్ /3: దొమ్మరులను గిరి బలిజ గా మార్చిప్రభుత్వం ఇచ్చిన జీ ఓ నెంబర్ 5 పై స్టేటస్ కో ఇచ్చి జీ ఓ 7 ను ఇవ్వడాన్ని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ స్వాగతి స్తూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కాపు జేఏసీ శుక్రవారం విజయవాడ లో ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో చందు జనార్దన్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పెద్దలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి వర్యులు టీడీపీ అది నేత నారా లోకేష్ , బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత , ఆశాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ ల కి, రాజ్య సభ సభ్యులు సా నా సతీష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

గిరి బలిజ పేరు తో బలిజ, కాపు వర్గాలను అవమానించారని, కులం చాలా అవమానానికి గు రయ్యిందని చందు జనార్దన్ ఆవేదన వ్యక్తం చేసారు.కాపు వర్గాల సమస్య లు అనేకం ఉండగా కొత్త సమస్య లను తెస్తున్నారని దశాబ్దాల నుండి ఉన్న సనస్యలు వెంటనే పరిష్కారం చూపాలని ప్రభు త్వనికి చందు జనార్దన్ విజ్ఞప్తి చేసారు. కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ఉన్న సమస్య బీసీ రిజర్వేషన్ కు పరిస్కారం చూపాలని, కాపు కార్పొరేషన్ కు నిధులు మంజూరు చెయ్యాలని, కాపు భవనాల నిర్మాణం పూర్తి చెయ్యాలని,కృష్ణ జిల్లాకు స్వర్గీయ వంగవీటి మెహన రంగా నామకరణం చెయ్యాలని, జనాభా దమాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో, రాజకీయ పదవుల్లో ప్రా ధాన్యత నివ్వాలని, డిమాండ్ చేసారు. ఉద్యోగులు గా ఉన్న కాపు లకు ప్రాధాన్యత గల స్థానంలో పోస్టింగ్ ఇవ్వాలని జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.

బీసీ రెసర్వేషన్, ఇతర సమస్య ల పరిష్కకోసం రాష్ట్ర కాపు జేఏసీ నిరంతరం గా ఉద్యమం కొనసాగుతుందని అందు లో భాగంగా అన్నిజిల్లాలో సమావేశం లు పర్యటన ల అనంతరం బీసీ రెసర్వేషన్, సమస్య ల సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చందు జనార్దన్ తెలిపారు. గిరి బలిజ 5 తొలగించాలని జరిపిన ఉద్యమానికి మద్దతు తెలిపి న శ్రీ కృష్ణ దేవరాయ కాపు ఉద్యోగుల సంఘం కన్వీనర్ సోమరౌతు రామకృష్ణ కి, కాపు ఉద్యోగులకు, టీచర్లకు,రాయలసీమ బలిజ సంఘ నాయకులకు, కర్నూల్, అనంతపురం, నంద్యాల, పుటపర్తి, కడప, గుత్తి, గుంతకల్లు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, చితూర్ బలిజ సంఘ నేత లందరికి ఉద్యమ వందనాలు తెలిపిన చందు జనార్దన్, జీ ఓ 5 ఉప సంహారణ కోసం సమాలోచన లు జరిపిన మాజీ సీ ఎస్ రామమోహన్ , కే న్ కుమార్ , మెండు చక్ర పని , పీవీరావు , ఏ వీ రత్నం , కటూరి అప్పారావు, గాళ్ళ సుబ్రహ్మణ్యం లకు ధన్యవాదములు తెలిపారు. జీ ఓ 7 ను తెచ్చేందుకు సమన్వయము చేసిన రంగిశెట్టి మంగబాబు గారికి, జీ ఓ ను తెచ్చిన సోదరులు పెద్దలు సానా సతీష్ రాజ్యసభ సభ్యులుకి ఉద్యమభి వందనాలు ఈ మీడియా సమావేశం లో ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, కడప జేఏసీ నాయకులు సమతం రాము, చందు భావనా రాయణ, కేటీనీడు భాస్కర్, రాధా రంగా మిత్రమండలి ముళ్ళపూడి నాగేశ్వరరావు, సుంకర సాంబశివరావు, చందు భావన్నారాయ, పంచకర్ల రాంబాబు, ఆటో నగర్ అధ్యక్షులు రాజనాల బాబ్జి,తోట సంబశివరావు,కొండి శెట్టి రాజేంద్ర, ప్రయివేట్ స్కూల్స్ సంగం అధ్యక్షులు సాయి, రాష్ట్ర సెక్యూరిటీ అధ్యక్షులు సుమన్, కంది నాయుడు, పెన్నేరు దామోదర్, కటకం ధర్మారావు, గంటా సాయి వరప్రసాద్,ఎర్రం శెట్టి అంజిబాబు,ఆకుల తిరుమల రావు, జొన్న రాజేష్,,వెంకట, నానాజీ,పురం శెట్టి బాబ్జి, కుటుంబరావు,లు పాల్గొన్నారు.



దసరా పర్వదిన సందర్భంగా అలాయి బలాయి కార్యక్రమం దిడ్డి కాడి నర్సింగరావు నివాసంలో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పి.ప్రమోద్ కుమార్ హాజరు కాగా ధర్మశాల కమిటీ చైర్మన్ మంచి కంటి కృష్ణమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ సొల్లేటి గోవర్ధన చారి, మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణయ్య, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి లు పాల్గొని దసరా ఆనందాన్ని పంచుకున్నారు.

– యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## కార్మికులకు అన్ని రకాల బెనిఫిట్స్ అందాలి




వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 3: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి కడారి రాములు, కార్మికుల సంఘం కార్యాలయం లో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, కార్మికులకు అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బెనిఫిట్స్ అందించాలని, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రమాదవశాస్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సహజ మరణానికి 2 లక్షల రూపాయలు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులందరూ తప్పనిసరిగా లేబర్ కార్డు తీసుకోవాలని, లేబర్ కార్డులో గడువు ముగిసిన వారు తిరిగి రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. కార్మిక నాయకులు నర్సయ్య, రవి, శ్రీరాములు, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు కొండంత అండ.. రాంరెడ్డి దామోదర్ రెడ్డి

## పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):– కేంద్రంలో మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆకస్మాత్తుగా మృతి చెందడంతో భువనగిరి పట్టణ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తి పాల్గొని రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు మంత్రిగా,ఐదు పర్యాయాలు శాసనసభ్యునిగా కమ్యూనిస్టుల కంచుకోటలను బద్దలు కొట్టి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిస్వార్ధంగా సేవలు అందించిన గొప్ప మహోన్నమైన వ్యక్తి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత 30 సంవత్సరాల క్రితం సూర్యాపేట తుంగతుర్తి కోదాడ ప్రాంతంలో కమ్యూనిస్టు కంచుకోటలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన వ్యక్తి దామోదర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండుసార్లు మంత్రిగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా శ్రీరామ్ సాగర్ కెనాల్ తుంగతుర్తి ప్రాంతంలో వచ్చిందంటే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కృషి పట్టుదల మాత్రమే వారు చేసిన సేవలు ఈ ప్రాంత ప్రజలు ఏనాటికి మరువలేనివని అన్నారు మాజీ ఎంపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్గీయ సర్దార్ చకిలం శ్రీనివాసరావు ఇక్కడ భువనగిరి ప్రాంతంలో ఆలేరు రామన్నపేట మాజీ మంత్రివర్యులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి,మునుగోడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత 50 సంవత్సరాల క్రితం నుండి కమ్యూనిస్టులను ఎదుర్కొని కాంగ్రెస్ జెండాలను ఎగరవేసిన నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ జెండా రెపరెపలాడించిన నాయకులు వీరికి ప్రత్యేకంగా ఘనంగా నివాళు లర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండ లాల్ రాజ్ భువనగిరి పట్టణ సేవాదాల అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ఉపేందర్ భువనగిరి పట్టణ రైతు సంఘం నాయకులు నాయిని వెంకటేష్ సీనియర్ మైనార్టీ నాయకులు ఎండి షరీఫ్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ మార్కెట్ డైరెక్టర్ రంగా కృష్ణ గారు బత్తిని జితేందర్ 29వ వార్డు వైస్ ప్రెసిడెంట్ గ్యాస్ చిన్న అండ్ సురేందర్ పందుల . ప్రచార కమిటీ నాయకులు దర్గాయి దేవేందర్ మాజీ సివిల్ కాంట్రాక్టర్ శంకరయ్య యాదవ్ ఎండి జానీ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగాలలో రాణించాలి: లక్ష్మీనారాయణ రెడ్డి

హుజూర్ నగర్, అక్టోబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి ): యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించుకొని వ్యాపార రంగాలలో రాణించి పది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని టీపీసీసీ డివిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం లో నూతనంగా ఏర్పాటుచేసిన బుజ్జమ్మ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని స్థానిక నాయకులతో, డీలర్ చెడపంగు జయరాజుతో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతి యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కల్పించుకొని వారి కాళ్లపై వారు నిలబడి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు పిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం నమ్మకంతో వాహనదారులకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ సేల్స్



ఆఫీసర్ ఎం సురేష్ కుమార్, సూర్యాపేట జిల్లా ఫిల్లింగ్ స్టేషన్ల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, మాజీ ఎంపీటీసీ ఆదిరెడ్డి ,ఎం గోపిరెడ్డి ,వి శేఖర్ రెడ్డి ,సింగారం మాజీ సర్పంచ్ కే జయరాజు, మౌలాలి, కే చిన్నప్ప ,ఇండియన్ ఆయిల్ సేల్స్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ ,బుజ్జమ్మ ఫీలింగ్ సెంటర్ డీలర్ జయరాజు ,గుండెపంగు రమేష్ ,గంధం పాండు, కుటుంబ సభ్యులు చెడపంగు శంబయ్య ,,మాతంగి గాంధీ, ప్రసాద్, ప్రభాకర్ రావు రత్నకుమారి , వ్యాయామ ఉపాధ్యాయులు కే ప్రదీప్, బంకా వెంకటరత్నం, మాతంగి రమేష్ సురేష్, అఖిల్, భాను ప్రసాద్, పండు, భవ్య శ్రీ, సోనీ, గగన్ తేజ్, నరసింహారావు, స్వర్ణలత, రాణిమ్మ, పాస్టర్ ఆనందరావు పాల్గొన్నారు.

## శ్రీ శాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వివాహం వేడుకలు

### అక్టోబర్ 7వ తేదీ స్వామివారి రథోత్సవ కార్యక్రమం



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 3: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వివాహం (బ్రహ్మోత్సవాలు) సిరిసిల్ల లో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయానికి సుమారు 800 సంవత్సరాలకు పైచిలుకు చరిత్ర ఉంది. ఈరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఉత్సవాలు, స్వామివారి కళ్యాణం అట్టహాసంగా జరిపించారు. అన్నదానాలు, ఊరేగింపులు, రథోత్సవాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ ఉత్సవ విశేషం.సిరిసిల్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం విషయాలు ఈ దేవాలయం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ ఆలయమైంది.శ్రీ శాల శ్రీ వెంకటేశ్వరకి ఈ ఆలయంలో వెంకన్నగా భక్తులు పూజిస్తారు.ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా మరి ప్రత్యేకంగా స్వామి వారి పుట్టిన రోజు, కళ్యాణం, రథోత్సవం నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాల ముఖ్య సంఘాలుకళ్యాణ మహోత్సవం: లక్ష్మీదేవితో స్వామివారు వివాహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

**రథోత్సవం:** స్వామి వారిని పల్లకిలో , రథంలో ఊరేగించడం ముఖ్య ఆకర్షణ. రాజన్న సిరిసిల్ల జిల్లా, చుట్టుపక్కల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో సంప్రదాయ వస్త్రధారణ తో పాల్గొంటారు.ఈ వేడుకలు సిరిసిల్ల ప్రాంత ప్రజలకు ముఖ్యమైన వార్షిక ఉత్సవాలు గా గుర్తింపు పొందాయి. ఆలయానికి భక్తుల పోటెత్తే ఉత్సాహంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 3 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో తెల్ల సుచిత్ర కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 22500/- మంజూరయ్యాయి.ఈ చెక్కును ఈరోజు శుక్రవారం రోజున వారి ఇంటి వద్దకు వెళ్లి చెక్కు ను వారి భర్తకు అందజేయడం జరిగింది . తెల్ల సుచిత్ర వారి భర్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, రాజీవ్ నగర్ ఇన్చార్జి లు వంతడుపుల రాము, అకేని సతీష్,పల్లపు శీను, కొండా ప్రకాష్, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాల్లో భాగస్వామ్యం అవ్వడం తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇది అనేక కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని వారు పేర్కొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-03 వాయిస్ టుడే: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించ వచ్చన్నారు.అనంతరం గాంధీ నగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, అనుమాల బాబురావు, ఊట్ల వరప్రసాద్, పల్ల సురేష్, టికే ప్రభాకర్, న్యాతరి శ్యామ్ సుందర్,కాసర్ల రాజమౌళి, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## మహిళలపై మానవత్వం చాటుకున్న మనసున్న మహారాజు రఘునందన్ చారి



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్ 2 : (జడ్చర్ల) జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామంలో ఆడపడుచులకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా 500 మంది మహిళలకు సొంత డబ్బులతో గ్రామంలోని మహిళలకు మనసున్న మహారాజు రఘునందన్ చారి పండుగ కానుక బతుకమ్మ చీరలు ప్రభుత్వం ఇవ్వకపోయినా తనవంతు సహాయంగా గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది సామాజిక కార్యకర్త రఘునందన్ చారి మహిళలకు బతుకమ్మ పండుగ అంటే తెలంగాణలో ఎంతో ఇష్టమైన పండుగ కాబట్టి ప్రభుత్వం బతుకమ్మ చీరలు చేయకపోయినా తన వంతు సహకారాలతో మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు రఘునందన్ అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులు మహిళలు ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# హుస్నాబాద్‌లో 8న గిరిజనుల మహాసమ్మేళనం

**- ప్రతి తండా నుండి వేలాదిగా తరలిరావాలి**

**- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలు సహించం**

**- ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు బానోతు కిషన్ నాయక్**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 3 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా : హుస్నాబాద్‌లో గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా ఈనెల 8వ తేదీన తిరుమల గార్డెన్‌లో భారీ గిరిజన సమ్మేళనం జరగనుంది. హుస్నాబాద్ పట్టణంలోని జికే ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం గిరిజన సంఘాల నాయకులు సమావేశమై ఈ కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ కొంతమంది గోండు, ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించడానికి కుట్రలు పన్నుతున్నారు. వారితో కొన్ని అదృష్ట శక్తులు కూడా పనిచేస్తున్నాయి. లంబాడీల హక్కులను కాపాడుకోవడం కోసం భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఏనె అమరవీరుల స్తూపం నుండి తిరుమల గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర గిరిజన నాయకులు హాజరవుతారని చెప్పారు. ప్రతి తండా నుండి వేలాదిగా గిరిజన సమాజం తరలిరావాలన్నారు. నాయకులు గిరిజన సమాజాన్ని ఏకతాభావంతో తరలి వచ్చి సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన ఉద్యోగులు, సంఘ నాయకులు లావుడ్య బిక్షపతి, లావుడ్య రవి, గూగుల్ శంకర్ నాయక్, భూక్య శ్రీనివాస్, భూక్య తిరుపతి నాయక్, గుగులోతు రాజు నాయక్, భూక్య కృష్ణా నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, మాలోత్ రామ్ చందర్ నాయక్, ధరావత్ తిరుపతి నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, బానోత్ అనిల్ నాయక్, లావుడ్య వెంకటేష్ నాయక్, లకవత్ వెంకటేష్ నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్‌కు నిమక పత్రం అందజేస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా

విజయవాడ రూరల్, వాయిస్ టుడే, అక్టోబర్ 3: పాయకాపురం ప్రజాశక్తి నగర్ కు చెందిన మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ సోదరితో మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది. అనంతరం మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలలో నేను భాగస్వామ్యుడును అవుతానని కమిటీలో జాయిన్ అవ్వడం జరిగింది. జాయిన్ అయినా మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్‌ను ఆజాద్ ముస్లిం కమిటీ నగర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గంలో యాక్టివ్‌గా ఉండే వ్యక్తి దేశభక్తి కలిగిన వ్యక్తి మహమ్మద్ ఉమర్ ఫారూఖ్ మా కమిటీలో జాయిన్ అవ్వడం చాలా సంతోషకరమైన విషయం ఆయనకు తగిన బాధ్యతలు అప్పజెప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు కమిటీలో ప్రతి ఒక్కరు సేవా భావం కలిగిన మైనార్టీ పెద్దలను మహిళా సోదరీమణులను మైనార్టీ యువతను కమిటీలో జాయిన్ చేసే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సభ్యత్వం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు దీనివలన మరింత మంది మైనార్టీ పేద వర్గానికి సహాయం చేసే దానికి అవకాశం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బేగ్ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, బిల్డర్ నాగుల్ మీరా

విజయవాడ రూరల్, వాయిస్ టుడే, అక్టోబర్ 03: 46వ నెల సేవా కార్యక్రమంలో భాగంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిల్డర్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో వాంబే కాలనీ లో గల మాతృదేవోభవ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా విచ్చేసి వృద్ధులకు భోజనం వడ్డించారు అనంతరం ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ముందు బాగానే ఉందని అన్నారు ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బిల్డర్ నాగుల్ మీరా ను అభినందించారు ఇలాంటి మంచి మంచి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరారు ప్రతి ఒక్కరూ పెళ్లి రోజు పుట్టినరోజు అని రకరకాల ఫంక్షన్ లు ఏర్పాటు చేస్తూ ఉంటారు లక్షలు వేలు ఖర్చు పెడుతూ ఉంటారు అలా ఖర్చు పెట్టి ధనాన్ని వృథా చేయకుండా ఇలాంటి వృద్ధుల ఆశ్రమంలో చాలా ప్రాంతాల్లో ఉన్నాయి వాటిని గుర్తించి పేదవారి మధ్యన ఈ కార్యక్రమాలు చేసుకోండి ఈ సందర్భంగా పేదవారికి భోజనం తినిపిస్తారో అప్పుడు మీకు దానివల్ల భగవంతుడు ఆశీస్సులు ఉంటాయి అందరూ ఆ రకంగా చేయాలని ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బెగ్, పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అలీ, మచిలీపట్నం నాయకులు సైదా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కడ్తాల్ వాసి మృతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) అక్టోబర్ 3: నిర్మల్ లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోను మండల్ కడ్తాల్ గ్రామానికి చెందిన కొప్పుల సాయన్న (గంజాల్ టోల్ ప్లాజా ఉద్యోగి) మృతి చెందాడు పని నిమిత్తం నిర్మల్ వెళ్తుండగా బైక్ అదుపుతప్పి చెట్టును బలంగా ఢీ కొట్టింది ఈ ఘటనలో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సాయన్న మరణంతో గ్రామంలో విషాయాలు అలుముతున్నాయి.

## తల్లి, కూతురు అదృశ్యం

### కేసు నమోదు చేసిన పోలీసులు



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 3: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన ఆలకుంట సుమలత (23) తన కుమార్తె నిషిత తో సహా అదృశ్యమైంది. శుక్రవారం ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 2020 లో కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన లక్ష్మణ్ ను వివాహం చేసుకున్న సుమలత, గత నెల 27న తన తల్లి లక్ష్మి వద్దకు వెళ్ళింది. 28న ఉదయం సుమలత, తన కుమార్తె, నిషిత తో కలిసి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది. బంధువులు, చుట్టుపక్కల వారు వెతికిన ఆచూకీ లభించలేదు. బాధితురాలి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 4 అక్టోబరు 2025





# చెడుపై మంచి సాధించిన ప్రతీక విజయదశమి

## దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా బలహీన వర్గాలకు 42 శాతం అమలు చేసిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 3 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సతీసమేతంగా జమ్మి చెట్టుకు శమీ పూజ చేసి ఆయుధాలకు పూజ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు.శమీ పూజలో పాల్గొన్న హుస్నాబాద్ ముఖ్య నేతలు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అన్నారు. తెలంగాణ ప్రజాపాల ప్రభుత్వం దేశంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని,చట్టపరమైన , న్యాయపరమైన అంశాలతో ముందుకు పోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేస్తు జీవో ఇవ్వడం జరిగింది.. ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం లీగల్ గా చేయాల్సిన వన్నీ చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.మంచి ఆలోచనతో ముందుకు పోయే సందర్భంలో బలహీన వర్గాలకు 55 వేల పదవులు అవకాశాలు వస్తున్నాయని, నోటికాడి ముద్దను చెడగొట్టే విధంగా మాట్లాడుతున్నారు వివేకం ఉందా..జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారా అన్నారు.ప్రజల ముందు దోషగా నిలబడకుండా ఉండాలంటే ఈ కార్యాచరణ తీసుకోవాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.ఎవరి పదవులు గుంజుకోవడం లేదు అనవసరంగా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అంతేకాకుండా సాయంత్రం జరిగిన రావణ వద రామ్ లీలా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు సందేశాన్ని అందజేశారు చెడుపైకి మంచి గెలిచిన సందర్భంగా రావణాసురుని చెరపట్టడం జరిగిందని ప్రజలందరూ విజయదశమిని సంతోషంగా జరుపుకున్నారని అధికారులు ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించారని అధికారులను అభినందించడం జరిగింది. తర్వాత బాణం ఎక్కుపెట్టి రావణాసురుని వద నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ సిద్దిపేట గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడ%శీ% లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ తాజామాజీ పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా అక్టోబర్.3 : (జడ్చర్ల )నవాబుపేట్ మండలం కారుకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సేవ భయా యువజన సంఘం ఆధ్వర్యంలో చంద్ర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోండి శుక్రవారం కబడ్డీ టవర్నమెంట్ నిర్వహించడం జరిగింది.సేవ భాయ యువజన సంఘం అధ్యక్షులు నరేందర్ నాయక్ మరియు జాయింట్ సెక్రటరీ దశరథ్ నాయక్ కబడ్డీ మొదటి బహుమతి, శ్యామ గడ్డ తండా టీం కి 10,000/- నగదు బహుమతి పరిగి శంకర్ భీమయ్య అందజేశారు. రెండో బహుమతి నాగసాల జట్టుకు మాజీ వార్డు మెంబర్ రాములు 5,000/- నగదు బహుమతి అందజేశారు.

భూపాల్ రెడ్డి, 5,000/-మరియు శ్రీనివాస్ గౌడ్, 1,000/ నగదు బహుమతిని అందజేస్తారు. ఈ కార్యక్రమం లో కారుకొండ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి గోపాల్, పరిగి శంకర్, మల్లేపల్లి బాలు,రాజ్, కుమార్,భూపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు నరేందర్ నాయక్, జాయింట్ సెక్రటరీ దశరథ్ నాయక్, వైస్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ గోపి, వినోద్, లక్ష్మణ్ నాయక్, రెడ్యా నాయక్, రాము, తదితరులు పాల్గొన్నారు



## దుర్గామాతను దర్శించుకున్న వడ్లకొండ మహేష్ గౌడ్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-03 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా కొలువైన దుర్గామాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన, బిజెపి సుల్తానాబాద్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మహేష్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సుల తో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని, అమ్మవారిని కోరారు.అనంతరం కన్న కొమురయ్య గౌడ్, వడ్ల కొండ మహేష్ గౌడ్ లకు కమిటీ సభ్యులు పత్రి అంజయ్య పవన్ సాయిలు లు వారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, కొమరయ్య గౌడ్,పవన్ సాయి, పత్రి అంజయ్య, దుర్గామాత నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

### ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా వ్యవస్థ ప్రముక్ దావులూరి మురళి

కరీంనగర్,అక్టోబర్ 03(వాయిస్ టుడే):వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్. ఎస్.ఎస్.టవర్ సర్కిల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాందేవ్ బాబా మందిర్ లో విజయదశమి ఉత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం,ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు.దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు,స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోహార్ మాల్ రాందేవ్ సేవా సమితి అధ్యక్షులు,పుర ప్రముఖులు కార్యకర్తలు,స్వయంసేవకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్,అక్టోబర్ 03(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల జేశారు.ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో వారు పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవిత నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం మరియు జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కవిత నాయకత్వంలో వారు ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవితకు మరియు నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న శ్రీనివాస్.. గుండెపోటుతో మృతి



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: అక్టోబర్ 3బీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి వార్డు కు చెందిన బీఆర్ఎస్ పార్టీ చురుకైన కార్యకర్త వేములవాడ శ్రీనివాస్ (46) అనే వ్యక్తి శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుమారుడు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్ళడంతో విషాద వార్త తెలుసుకొని కడసారి చూపు కోసం హుటాహుటిన స్వగ్రామానికి బయలుదేరాడు. శ్రీనివాస్ మృతితో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. రేపు అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి బీఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించాడని పార్టీ శ్రేణులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఒక చురుకైన కార్యకర్తను కోల్పోయామని సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పూసాలలో జమ్మి శమీ వేడుకలు





సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా అక్టోబర్-03 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం లో విజయదశమి జమ్మి శమీ వేడుకలు లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి జమ్మి పూజ కార్యక్రమానికి పుర ప్రముఖులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని, అనంతరం పలువురు మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించిన, విజయానికి సంకేతంగా జరుపుకునే ప్రత్యేకమైన పండగ దసరా పండుగని అన్నారు. ఒక అపురూపమైన ఈ దసరా విజయదశమి మనందరి జీవితాలు సుఖ సంతోషాలు నింపాలని ఆ దుర్గామాత కటక్షంలో, ప్రజలందరూ సుఖసంతోషాలతో మంచి పంటలు పండాలని, అలాగే రైతులందరికి పంటల సమృద్ధిగా పండాలని, ఆడబిడ్డలు అందరూ కూడా సంతోషంగా ఉండాలన్నారు. ఈ పండగ ఎంతో ప్రత్యేకమైనది కాకుండా సబ్బండ వర్ణాల ఐక్యతకు ఊరంతా కలిసి చేసుకునే పండగ దసరా పండగన్నారు. అనంతరం ఒకరినొకరు జమ్మి పెట్టుకొని అలైబలై తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, మాజీ పద్నాలుగవ వార్డ్ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కంకణాల ఆశాలు, మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఉస్తేం రవి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తేం లక్ష్మీనారాయణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్ గడ్డం శంకర్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్ చొప్పరి సుమన్, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్, మేకల రాజయ్య, కోయ్యడ రమేష్,చొప్పరి లక్ష్మీరాజం, గుర్రాల కైలాసం, గుర్రాల కిరణ్,గుర్రం కనక భూషణం, జూలూరి రాజమౌళి లక్ష్మీకాంతం, జూలూరి నాగరాజు వడాల శేఖర్, కొలిపాక రమేష్, బండి శ్రీనివాస్, చొప్పరి రాజు, గొల్లపల్లి లక్ష్మీనారాయణ, బండి నరసయ్య, బండి కనకయ్య,బండి సురేష్, పూసాల రాజు, బండి సంపత్, కంకణాల శ్రీనివాస్, పూసాల సంతోష్, జూలూరి సత్యనారాయణ, వైద్య సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత



కరీంనగర్,అక్టోబర్ 03(వాయిస్ టుడే):హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీజీ 156వ జన్మదినోత్సవాన్ని పురస్కరించ కొని స్థానిక కాపు వాడ మున్నూరు కాపు భవన ఆవరణలో "పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత,ప్లాస్టిక్ సంచలన నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం"అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ నీ కాపు సంఘం అధ్యక్షుడు బొమ్మరాతి రామచంద్రం మరియు మాజీ డిప్యూటీ మేయర్ రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు.ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్లాస్టిక్ సంచుల వాడకం పూర్తిగా నిషేధించాలని తద్వారా మనం పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించిన వారమవుతామని అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ధనపురి సాగర్ బొమ్మరాతి రామచంద్రం గుగ్గిల్లపు రమేష్,కళ్యాడాపు ఆగయ్య,ఆకుల యాదయ్య తిరుమని రాజేశం,కిషన్, ఆది మల్లేశం పటేల్,శ్రీనివాస్,దుగ్గు మహేందర్,మధు,శ్రీదర్,మారుతి, వెంకట్,నరేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం

**చరిత్ర తిరగరాయబోతున్నాం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ లను ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు**

**ప్రజలంతా బీజేపీ వైపే చూస్తున్నారు**

**తాజా మాజీ సర్పంచులు, మహిళలు, వృద్దులు, రైతులు, యువతే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు**

**స్టేట్ పార్టీ సర్వేలు చేయిస్తోంది**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్**



కరీంనగర్,అక్టోబర్ 03(వాయిస్ టుడే): "అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్.లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు,జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి." అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, తాను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. తాజామాజీ సర్పంచులు, రైతులు, మహిళలు, వృద్దులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులే ఈసారి కాంగ్రెస్ ను ఓడించబోతున్నారని, బీజేపీకి వాళ్లే బ్రాండ్ అంబాసిడర్లు కాబోతున్నారని చెప్పారు.అభ్యర్థులకు టిక్కెట్ల కేటాయింపు విషయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని, అందుకోసం ఇప్పటికే సర్వేలు చేయిస్తోందని తెలిపారు.సర్వే నివేదికలను బట్టి గెలుపే ప్రాతిపదికన టిక్కెట్లు వస్తాయని స్పష్టం చేయాలి. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దని,వాళ్లకు పార్టీ పదవులుసహా ఇతరత్రా అన్ని రకాల సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు.కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. నేను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నా.మిమ్ముల్ని ప్రజాప్రతినిధులుగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నా. పంచాయతీలకు నిధులిస్తోంది, అభివృద్ధిచేస్తోంది కూడా కేంద్ర నిధులతోనే.ప్రతి పల్లెలో ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ సహా అబివ్రుద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నవి.కేంద్రం నిధులివ్వకపోతే ఎప్పుడో ఆత్మహత్య చేసుకునేవాళ్లని తాజామాజీ సర్పంచులు కూడా చెబుతున్నారు. వాళ్లే మన బ్రాండ్ అంబాసిడర్లు.ఉద్యోగులు, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాల ఉద్యోగులు కాంగ్రెస్ పై కోపంతో ఉన్నారు. మహిళలు,వృద్ధులు, రైతులు ఎవరూ ఆ పార్టీకి ఓట్లేసే పరిస్థితి లేదు.మహిళలకు నెలనెలా రూ.2500లు,తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. వృద్దలుకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని మోసం చేస్తామన్నారు. రైతు కూలీలకు రైతు భరోసా ఇయ్యలే. రైతులకు కూడా ఒక్కసారే భరోసా నిధులిచ్చారు. ఎన్నికల తరువాత రైతు భరోసా పైసలు కూడా ఎగ్గొట్టబోతున్నారు. అంతెందుకు 22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చారా? ఇయ్యలేదు. ప్రజలంతా కాంగ్రెస్ పేరొత్తితే తిడుతున్నారు.అందరూ బీజేపీవైపు చూస్తున్నారు. ఇగ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి పోలింగ్ బూత్ వద్దకు తీసుకొచ్చి ఓట్లేసి బాధ్యత తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా బీజేపీ బలం,బలగం పోలింగ్ బూత్ అధ్యక్షులు,కార్యకర్తలే. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల పనైపోయింది.త ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ కూడా చేయకుండా చేతులెత్తేసింది.కాంగ్రెస్ కు టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేద్దామంటే అభ్యర్థి కూడా దొరకలే.వందల కోట్లు కుమ్మరించినా కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని గెలిపించుకోలేకపోయింది.రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పెరగడమే కాదు.జనమంతా బీజేపీవైపే చూస్తున్నారు.నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేసి సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని కూడా దక్కించుకుందాం.ఈసారి కొత్త చరిత్రను స్రుష్టిద్దాం.కాంగ్రెస్ ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నరు.కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు ఎట్లా నిర్వీర్యమయ్యాయో,కేంద్ర నిధులు ఎట్లా డైవర్ట్ అయ్యాయో తాజామాజీ సర్పంచులను అడిగితే వాళ్లే చెబుతారు. చేసిన పనులకు బిల్లులివ్వక పోవడంతో సర్పంచులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా మంది సర్పంచులు అప్పులు చెల్లించలేక ఊళ్లో ముఖం చూపలేక ఊరొదిలి హైదరాబాద్ పోయి కూలీ పనులు చేసుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో గ్రామ పంచాయతీలకు నయాపైసా కూడా ఇయ్యలే. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వకపోవడంతో పంచాయతీల్లో పాలన పడకేసింది.ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు జరపకుండా కేంద్ర నిధులు ఆగిపోయాయి. గ్రామాల్లో చెత్త తీద్దామంటే ట్రాక్టర్లకు డీజిల్ పోసేటోడు కూడా దిక్కులేదు.పోనీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు దిక్కేలేదు.మహిళలకు ప్రతినెలా 2500,.రైతులు,కౌలు రైతులకు 15 వేలు,వ్యవసాయ కూలీలకు 12 వేలు, ఇల్లులేని వారందరికీ ఇండ్లు,వృద్ధులకు 4 వేల పెన్షన్ పెంపు,విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు,నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు. వీటిలో ఒక్కటైనా అమలు చేశారా? అంటే అదీ లేదు.ఇవిగాక మేనిఫెస్టోలో మరో 420 హామీలను ఇచ్చినా వాటిని గాలికొదిలేసింది.ప్రజలు కాంగ్రెసోళ్లపై తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. ఎప్పుడెప్పుడు ఓడించి బుద్ధి చెప్పాలా? అని ఎదురు చూస్తున్నరు.ప్రతి ఊరిలో 50 నుండి 90 శాతం మంది కాంగ్రెస్ హామీలకు ప్రభావితులైన వాళ్లే.కాంగ్రెస్ చేసిన మోసాలను మరోసారి వివరిస్తాం.ఆ పార్టీని ఓడిస్తేనే బుద్ధి వస్తుందని,హామీలను అమలు చేయాలనే సోయి వస్తుందనే విషయాన్ని వివరిస్తాం. బీజేపీని గెలిపిస్తే వాళ్ల పక్షాన పోరాడతామనే విషయాన్ని చెబుదాం.బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామనే భరోసా కల్పిద్దాం. పల్లెల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం.ఇది బీజేపీకి అత్యంత మంచి అవకాశం.ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూలత ఉంది.ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీగారి హవా కొనసాగుతోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రం ఇచ్చినవే.ఇదిగాక కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నం.6 ఏళ్లలో 20 వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చినం. ప్రతి ఊరికి రోడ్లు వేయించినం.బోర్లు వేయించినం.కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి పైసలిచ్చినం.కష్టసుఖాల్లో మీకు తోడుగా ఉన్నా.కేంద్ర మంత్రిగా పనిభారం ఉన్నా ప్రతి వారం ఒకటి, రెండ్రోజులు కరీంనగర్ కు వస్తున్నా. మిమ్ముల్ని కలుస్తున్నా.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తూనే ఉన్నా. గ్రామాల అభివ్రుద్ధి కేంద్రంతోనే సాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ ను గెలిపించినా రాష్ట్రం వద్ద పైసల్లేవు. నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే.ఆ పార్టీ గెలిచినా చేసేదేమీ ఉండదు. ప్రతిపక్షనేత కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే వాళ్లు కూడా కాంగ్రెస్ లో కలుస్తారు.లేదంటే ఆ పార్టీ కుమ్మక్కై సొంత ప్రయోజనాలు చూసుకుంటారనే విషయాన్ని ప్రజలకు వివరించండి.స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు టిక్కెట్ల ఎంపిక కోసం బీజేపీ రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోంది. సర్వే నివేదికల ఆధారంగా,గెలుపే ప్రాతిపదికన టిక్కెట్ల కేటాయింపు ఉంటుందన్నారు.ఎవరికైనా టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు.వాళ్లకు పార్టీ పదవులుసహా ఇతరత్రా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తా. దయచేసి టిక్కెట్లు రాకపోయినా పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి. పొరపాటున ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కన్నతల్లికి ద్రోహం చేసినట్లే.వాళ్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం.ఈల సమావేశంలో సిరిసిల్ల జిల్లా నాయకులు సురేందర్ రావుతోపాటు గత సెస్ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులు మాట్లాడుతూ "సెస్ ఎన్నికల్లో కేటీఆర్ కు చుక్కలు చూపించారు. మా గెలుపు కోసం మీరు అన్ని రకాల సహాయ సహకారాలందించారు.ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు పూర్తిగాట అండగా నిలిచారు. మేం గెలిచినా కేటీఆర్ అధికార బలంతో బీఆర్ఎస్ ఖాతాలో వేయించారు. అయినా మేం బాధపడలేదు. సంజయన్నా మీ మేలు జన్మలో మరువలేం. జన్మంతా రుణపడి ఉంటాం"అని పేర్కొనడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి సత్యనారాయణ, రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు,డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కోమాల అంజనేయులు,వాసాల రమేశ్,రామ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రాంలీలని రాజకీయం చేసిన మాజీమంత్రి గంగుల

**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**



కరీంనగర్,అక్టోబర్ 03(వాయిస్ టుడే): పట్టణంలోని మార్కెఫెడ్ గ్రౌండ్లో ప్రభుత్వ సహకారంతో నిర్వహించే రాంలీలా కార్యక్రమం ప్రజలందరికి ఆహ్లాదాన్ని పంచే వేడుక.దసరా రోజున నిర్వాహకులు ప్రకటించిన సమయానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,నాయకులు,పోలీసులు, ఇతర అధికారులు భక్తుల సమక్షంలో జమ్మి పూజ నిర్వహించారు కానీ మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనుచరులు అని చెప్పుకునే కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలు పూజా కార్యక్రమాన్ని అంతరాయపరుస్తూ భక్తులను భయాందోళనలకు గురిచేసేలా వ్యవహరించడం సిగ్గు చేటు అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తప్పు చేసి కార్యక్రమానికి అంతరాయం కలిగించిన వారిని మందలించకుండా కార్యక్రమానికి ఆలస్యంగా చేరుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పోలీస్ లపైనే దురుసుగా ప్రవర్తించడం, తప్పుచేసిన తన అనుచరులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ అధికారులపై బెదిరింపు ధోరణిలో వ్యవహరించడం సబబు కాదు అని,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్,ఇతర నాయకులకు ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇవ్వాలని పత్రికా ముఖంగా హితవు పలికారు.

## బతుకమ్మ వేడుకలో విషాదం.. ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

కల్లూరు: కప్పలబంధం గ్రామంలో బతుకమ్మ వేడుకలో విషాదం నెలకొంది. వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేముల శ్రీనివాసరావు(48) ప్రమాదానికి గురై మృతిచెందారు. ఎస్సై హరిత కథనం ప్రకారం.. కప్పలబంధంలో నిమజ్జన కార్యక్రమంలో బతుకమ్మను అలంకరించి ఉన్న ట్రాక్టర్‌ను డ్రైవరు నిర్లక్ష్యంగా రివర్స్ చేయటంతో ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ ట్రక్కు శిలాఫలకాన్ని ఢీకొట్టడంతో.. దాని వెనుక ఉన్న శ్రీనివాసరావుకు శిలాఫలకం గట్టిగా తగిలి తీవ్రంగా గాయపడ్డారు. ఖమ్మంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. అతడి భార్య వేముల స్వాతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతినికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. శ్రీనివాసరావు కల్లూరు మండలం రఘునాథబంజర యూపీఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు..

పెనుబల్లి: పెనుబల్లి మసీదు వద్ద యూటర్న్ తీసుకుంటున్న టిప్పర్‌ని ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో వీఎంబంజర్‌కు చెందిన పడిగా సాయి(24) మృతిచెందారు. మరో యువకుడికి గాయాలయ్యాయి. దసరా సందర్భంగా సాయి స్నేహితులతో సరదాగా గడిపి.. మరో స్నేహితుడు కొన్న కొత్త బైకును తీసుకొని.. జల్లరాపు సిద్ధార్థ అనే మిత్రుడితో కలిసి వెళుతూ టిప్పర్‌ను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ సాయిని స్థానికులు ప్రాథమిక చికిత్స అనంతరం సర్వజనాసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. సిద్ధార్థకు తీవ్ర గాయాలవడంతో సర్వజనాసుపత్రికి తరలించారు.

## ఆర్ఎస్ఎస్ పవర్ హౌస్ లాంటిది

**తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి**

**విజయదశమి రోజున శ్రీ వేంక టేశ్వర కాలనీలో ఆర్ఎస్ఎస్ కొత్త శాఖ ప్రారంభం**



తిమ్మాపూర్,అక్టోబర్ 03(వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం శ్రీ వెంకటేశ్వర కాలనీ బస్తీ (అలుగునూర్)లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు.అలాగే ప్రప్రదమంగా శాఖ కార్యకలాపాలను శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా కాలనీలోని చిన్నారులను భాగస్వామ్యం చేస్తూ శాఖను మొదలుపెట్టారు.ఈ శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆవుల కుమార్ చిన్నారులకు సరదాగా ఆట,పాటలను నిర్వహించి, ఆర్ఎస్ఎస్ గురించి తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర కాలనీలో విజయదశమి రోజున నూతన శాఖ ప్రారంభం కావడం సంతోషకరంగా ఉందని ఆవుల కుమార్ అన్నారు.శాఖకు హాజరైన స్వయం సేవకులను ఉద్దేశించి ఆవుల కుమార్ మాట్లాడారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను రక్షించడమే ఆశయంగా డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జి) ఆర్ఎస్ఎస్ సంస్థను మహారాష్ట్రలోని నాగపూర్ లో 1925 న విజయదశమి రోజున ప్రారంభించారని తెలిపారు.పదిమంది చిన్నపిల్లలతో మొదలుపెట్టిన ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాదిమంది స్వయం సేవకులను కలిగి,దేశ,సమాజ సేవలో అత్యంత ప్రభావిత సంస్థగా మారిందన్నారు.ఈ విజయదశమి కి ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భంలో శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఎటువంటి సభ్యత్వ నమోదు,ఐడెంటిటీ కార్డులు వంటివి లేకుండా ఆర్ఎస్ఎస్ వందేళ్లు దిగ్విజయంగా పూర్తిచేసుకుని ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా (ఎన్జీవో)ఖ్యాతిగాంచిన జాతీయవాద సంస్థ గా నిలిచిందన్నారు.ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానాన్ని వ్యాప్తి చేయడానికి ఎన్నో అనుబంధ సంస్థలకు దారి చూపిందన్నారు.ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు,జిల్లాలు,మండలాలు, గ్రామాలకు విస్తరించిందనీ చెప్పారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ కు సర్ సంఘ చాలకులుగా పనిచేసిన ఎంతోమంది పెద్దలు ఆర్ఎస్ఎస్ ను ఒక మహా వృక్షం మాదిరిగా యావత్ భారతదేశం అంతటా విస్తరించడానికి తమ జీవితాలను ధార పోశారని తెలిపారు. రాష్ట్రీయ స్వయసే సంఘ్ శాఖలలో మొదటగా ధ్వజారోహణము,సూర్య నమస్కారములు, యోగ,ఆటలు,కర్ర సాము,సుభాషితాలు,అమృత వచనాలు ,సూచనలు,భారతీయ చరిత్ర , సంస్కృతి,సాంప్రదాయాలను తెలియజేసే ప్రసంగాలు,ఒకరితో ఒకరు సత్సంబంధాలు పెంచుకోవడం వంటి కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి.చివరగా ప్రార్థన వంటి విషయాలు నిత్యం జరుగుతుంటాయని ఆయన వివరించారు.ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసమని, హైందవాన్ని ఒక మతంగా కాక ఒక జీవన విధానంగా,భారత ప్రజలను భరతమాత రూపంగా భావించి, భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల కోసం,దేశ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం కోసం,సమాజసేవ కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్న స్వయం సేవకులు సంఘ్ పరివార్ నిర్మాణం చేపట్టారని తెలియజేశారు.సమాజంలోని రైతులు ,విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు,కార్మికులు, న్యాయవాదులు, డాక్టర్లు, వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ఎన్నో అనుబంధ సంస్థలను స్వయం సేవకులు ప్రారంభించారన్నారు. ఆర్ఎస్ఎస్ నిస్వార్ధ సేవ లక్ష్యంతో ముందుకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు పంచ పరివర్తన్

లక్ష్యం దిశగా కొనసాగుతున్నాయన్నారు.ఇందులో ముఖ్యంగా ఐదు అంశాలను స్వయం సేవకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ ను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు.ఆర్ఎస్ఎస్ ఒక పవర్ హౌస్ లాంటిదని,ఒక పవర్ హౌస్ నుండి కరెంటు దేశంలోని అన్ని అవసరాలకు ఎలా ఉపయోగపడుతుందో ఆర్ఎస్ఎస్ కూడా అదేవిధంగా దేశం కోసం ఉపయోగపడే పని చేస్తుందన్నారు. ముఖ్యంగా వ్యక్తి సరైన వాడైతే సమాజం కూడా సరైన దిశలో ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రధానంగా సంఘం నిర్వహించే శాఖ పద్ధతి ద్వారా వ్యక్తి నిర్మాణాన్ని చేస్తుందనీ,గంటసేపు శాఖలో జరిగే వివిధ కార్యక్రమాలతో వ్యక్తి వికాసం కోసం కృషి చేస్తుందన్నారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, దేశాన్ని ప్రపంచంలోనే గురువు స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలిపారు.శ్రీ వెంకటేశ్వర కాలనీ( అలుగునూరు) శాఖ కొత్త శాఖ ప్రారంభంలో తరుణ, బాల,శిశు, మహిళ, తిమ్మాపూర్ మండల ఉప ప్రముక్ కన్నం సాయి కృష్ణ ,స్వయం సేవకులు పాల్గొన్నారు.